# ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తి శాంతి సమన్వయ భావాలను పెంపొందిస్తాయి

### -ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్



జగిత్యాల జూలై 01 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా కేంద్రంలో మెట్పల్లి మండలం పెద్దాపూర్ ఇస్కాన్ టెంపుల్ ఆద్వర్యంలో జగన్నాధ రథ యాత్ర నిర్వహించారు ఈసందర్భంగా జగిత్యాల రోటరీ క్లబ్ వద్ద జగన్నాథ రథయాత్రలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సామాజిక సమగ్రతను పెంపొందించే ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తి శాంతి సమన్వయ భావాలను పెంపొందిస్తాయన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ నాయకులు అడువాల లక్ష్మణ్ చెట్పల్లి సుధాకర్ డిష్ జగన్ శివ కేసరి బాబు దుమాల రాజ్ కుమార్ కుసరి అనిల్ పిట్ట ధర్మరాజు భోగ చిన్న జిఆర్ కత్రోజ్ గిరి రంగు మహేష్ పోతునుక మహేష్ రవి శంకర్ భక్తులు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు స్టేషనరీ అందజేత



చిట్యాల జూలై 01(వుదయం ప్రతినిధి)బీ నల్గొండ జిల్లా, చిట్యాల పట్టణంలో 2006-07 సంవత్సరం కి చెందిన పూర్వ విద్యార్థులు ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పెన్నులు,జామెంట్రీ బాక్స్ లు,పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఇలాంటి మంచి కార్యక్రమాలు చేయడం సంతోషంగా ఉందన్నారు ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసి పిల్లలను ఒక బంగారు భవిష్యత్తు కు పూర్వ విద్యార్థుల సహకారం అందించడం చాలా ఆనందదాయకం అని అన్నారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ పాఠశాలలో చదువుకునే పేద విద్యార్థులకు ఎలాంటి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అంబటి సత్తయ్య, ఉపాధ్యాయులు బాదం బిక్షపతి,సుధకర్ రెడ్డి,శారద,హరిత,సతీష్,చైతన్య, వెంకటేశ్వర్లు,పుర్వ విద్యార్థులు చినపాక నాగరాజు,పాల రాకేష్,వంగాళ మహేష్,జిట్టా శేఖర్,దమ్మలా నరేందర్, జడల మహేష్,కరే దేవేందర్,పాల శంకర్,తాజుద్దీన్,ఏర్పుల రాజు,అక్కేనపల్లి అనిల్,జిట్ట దశరథ, పెరుమాళ్ళ జ్యోతి,కోళ్ల అశ్విని,బోలుగిరు నిళ్ళమ్మ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ట్రైకర్ చైర్మన్ బెల్లయ్య నాయక్ జన్మదిన వేడుకలు

### -విద్యార్థులకు సామాగ్రి అందజేత

### -కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి: దేవిలాల్ నాయక్



భద్రాద్రి కొత్తగూడెం జులై 01(వుదయం ప్రతినిధి)కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తెలంగాణ రాష్ట్ర గిరిజన సహకార ఆర్థిక అభివృద్ధి సంస్థ చైర్మన్ తెలంగాణ టిపిసిసి అధికార ప్రతినిధి ఆదివాసి కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షులు తేజావత్ బెల్లయ్య నాయక్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి దేవిలాల్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా దేవిలాల్ నాయక్ మాట్లాడుతూ పాల్వంచ పట్టణం పాండురంగాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో కష్టపడి చదివి తల్లితండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకుని రావాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఎండి మంజుర్ ,పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు నరేష్ ,కాంగ్రెస్ నాయకులు వెంకటరామయ్య ,అంకయ్య, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షులు సోమయ్య, జానపద కళాకారులు సంఘం ,జిల్లా అధ్యక్షులు షేక్ భాషా ,కాంగ్రెస్ పార్టీ యూత్ మండల ఉపాధ్యక్షులు నాగరాజు, జోషి, కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ డాక్టర్స్ డే సందర్భంగా

### విద్యార్థులు.. రక్తదానం.. సామాజిక సేవ



అలంపూర్ జూలై 01 (వుదయం ప్రతినిధి) ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నేషనల్ డాక్టర్స్ డే సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీ పరిధిలోని ఆరోరా జూనియర్ కాలేజ్ నందు విద్యార్థులు -రక్త దానము - సామాజిక సేవ అనే అంశంపై సమావేశం ఏర్పాటు చేయడమైనది. ఈ సమావేశం లో విద్యార్థులను ఉద్దేశించి ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేయుట వలన ఎలాంటి హానికరం జరగదు. ఒకరి ప్రాణాలను కాపాడగలరు. ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేస్తూ సమాజంలో మంచి గుర్తింపు పొందగలరు అని చెప్పడం జరిగింది. అలాగే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించి మీ కుటుంబాన్ని, ఈ దేశ గౌరవాన్ని నిలబెట్టగలరని కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను సన్మానించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ తాహెర్, ఠాగూర్ కృష్ణ, మోటివేషనల్ స్పీకర్ వెంకటేష్, ప్రిన్సిపల్ యుగంధర్ గౌడ్, శివరాముడు, మధు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైద్యులకు పోస్ట్ ఆఫీస్ సిబ్బందికి ఘనసన్మానం



బెల్లంపల్లి, జులై1 (వుదయం ప్రతినిధి) జాతీయ వైద్యుల దినోత్సవం జూలై 1 అదేవిధంగా పోస్టల్ డే సందర్భంగా మంగళవారం లయన్స్ క్లబ్ తాండూర్ తెలంగాణ ఆధ్వర్యంలో స్థానిక??1 స్థానిక పోస్ట్ ఆఫీస్ లో పోస్టల్ సిబ్బందికి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు దేవరకొండ రాజయ్య కార్యదర్శి బాలు ప్రసాద్ మారు, కోశాధికారి కేశెట్టి సంతోష్ కుమార్, జోనల్ చైర్మన్ బొమ్మ బాపురెడ్డి సిరంగి శంకర్ మద్దికుంట, ఠాకూర్ రామ్ సింగ్, మద్దికుంట రామచందర్, ఎల్క రామచందర్ లు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు

### -లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైద్యులకు సన్మానం



చిట్యాల జూలై 01(వుదయం ప్రతినిధి): నల్గొండ జిల్లా, చిట్యాల పట్టణంలో మంగళవారం నాడు డాక్టర్స్ డే సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని వైద్యులను శాలువాతో సత్కరించి మెమొంటో అందజేయడం జరిగింది. అనంతరం చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ గా పనిచేసి ఇటీవలనే ఉద్యోగ విరమణ చేసిన కోమటిరెడ్డి నరసింహారెడ్డిని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జనగాం రవీందర్ గౌడ్, జనరల్ సెక్రెటరీ రేగులగడ్డ నరసింహ గౌడ్,వాస రామ్మోహన్, పొన్నం లక్ష్మయ్య గౌడ్,పందిరి రమేష్,రంగా వెంకటేశ్వర్లు,అవినేని రమణయ్య,బుస్సా శ్రీనివాస్, కోనేటి ఎల్లయ్య,ఏర్పుల పరమేష్, గంగాపురం భాస్కర్ గౌడ్, నిమ్మనగోటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నం మండల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ ఏర్పాటు.



మెట్ పల్లి జూలై 01 (వుదయం విలేఖరి) ఇబ్రహీంపట్నం మండల టీయూడబ్ల్యూజే ఐజేయు ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ ఎన్నికలు మంగళవారం నిర్వహించారు మెట్పల్లి టీయూడబ్ల్యూజే ఐజేయు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు భూరం సంజు మెట్పల్లి ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు మాసుక ప్రవీణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల్లో ఇబ్రహీంపట్నం మండల ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షులుగా లోక రమణారెడ్డి ఉపాధ్యక్షులుగా కూడా రమేష్ ప్రధాన కార్యదర్శిగా నేమూరి ఏసురత్నం కోశాధికారిగా పసునూరి ఆంజనేయులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ సందర్భంగా ఎన్నికైన సభ్యులను పలువురు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులుగా కల్లెడ వినోద్ గుమ్మడి లక్ష్మీ నర్సయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# ఎప్ సెట్ కౌన్సిలింగ్ ధృవపత్రాల పరిశీలన ప్రారంభం

### -కౌన్సిలింగ్ చీఫ్ వెరిఫికేషన్ ఆఫీసర్ డాక్టర్ పి రాములు



నాగర్ కర్నూల్ జూలై 01 (వుదయం ప్రతినిధి) ఎప్ సెట్ 2025 కౌన్సిలింగ్ ప్రవేశాలకు ధృవపత్రాల పరిశీలన మంగళవారం ప్రారంభమైనట్లు బిజినపల్లి మండలం పాలెం శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (ఎ) ప్రిన్సిపల్ కౌన్సిలింగ్ చీఫ్ వెరిఫికేషన్ ఆఫీసర్ డాక్టర్ పి రాములు తెలిపారు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై, ఎప్ సెట్ -2025లో అర్హత సాధించిన విద్యార్థిని విద్యార్థులు ఇంజనీరింగ్ విద్యను అభ్యసించడానికి స్లాట్ బుక్ చేసుకున్న విద్యార్థులు సర్టిఫికెట్ వెరిఫికేషన్ కు హాజరయ్యారని తెలిపారు. ఈ కౌన్సిలింగ్ 4 వ తేదీ వరకు కొనసాగనున్నట్లు తెలిపారు. సర్టిఫికేట్స్ వెరిఫికేషన్ లో లైబ్రేరియన్ వర్కాల శ్రీనివాసులు, ఫైనల్ వెరిఫికేషన్ ఆఫీసర్ శివ దొడ్ల, సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఆఫీసర్లు డాక్టర్ నాగరాజు, డాక్టర్ నాగలింగం, రిజిస్ట్రేషన్ ఆఫీసర్ మనోజ్ కుమార్, ఫ్లో కంట్రోల్ ఆఫీసర్ యాదగిరి, సపోర్టింగ్ స్టాఫ్ బాలస్వామి, నగేష్,కురుమయ్య, అక్బర్ తదితరులు ఉన్నారు.

# అన్ని దానాలలో కన్న అన్నదానం మిన్న: నాళ్ల శ్రీనివాస రావు యోగా గురువు



మధిర జూలై 1 (వుదయం ప్రతినిధి) మధిర లో ఆదరణ ఫౌండేషన్ అనాధాశ్రమం లో యోగా గురువు నాళ్ళ శ్రీనివాసరావు, లక్ష్మి దంపతుల వివాహ వార్షికోత్సవ సందర్భంగా ఆదరణ సేవ ఫౌండేషన్ లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాళ్ళ శ్రీనివాసరావు మాట్లాడుతూ అన్ని దానాలలో కెల్లా అన్నదానం మిన్న అని, అన్నం పరబ్రహ్మ స్వరూపమన్నారు. ప్రతి ఒక్కరూ పుట్టినరోజు ,పెళ్లిరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమాలుకు నిర్వహించాలని, ప్రతి ఒక్కరు విరాళాలు అందించి అనాధాశ్రమ ఫౌండేషన్ నిర్వాహకులను ప్రోత్సహించాలని ఆయన కోరారు. అనాధలను చేరదీసి వారి బాగోగులు చూస్తున్న ఆదరణ సేవ ఫౌండేషన్ నిర్వాహకురాలు నిస్సి హరిణిని సందర్భంగా అభినందించినారు. ఈ కార్యక్రమంలో నాళ్ళ శ్రీనివాసరావు, తాళ్లూరి అప్పారావు, రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగి రాజు,ఆదరణ ఫౌండేషన్ నిర్వాహకురాలు నిస్సి హరిణి తదితరులు పాల్గొన్నారు

# ఎల్లమ్మ హుండి ఆదాయం 41246 రూపాయలు




మెట్ పల్లి జూలై 01 (వుదయం విలేఖరి) మెట్పల్లి మండలం వెల్లుల గ్రామంలో గల ఎల్లమ్మ దేవాలయం దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతుంది తేదీ 1 7 2025 మంగళవారం వివిధ సేవా టికెట్ల ద్వారా వచ్చిన ఆదాయం 34 వేల 150 రూపాయలు హుండీ ఆదాయం 7వేలు 96 రూపాయలు మొత్తం ఆదాయం 41 వేల 246 రూపాయల నగదు మిశ్రమ వెండి 7 గ్రాములు వచ్చినట్లు దేవాదాయ శాఖ జగిత్యాల డివిజన్ పరిశీలకులు ఎం రాజమౌళి దేవాలయ కార్యనిర్వాహణాధికారి కే కాంతరెడ్డి లు తెలిపారు ఈ సందర్భంగా మెట్పల్లి పోలీస్ శాఖ వారు భక్తులకు ప్రయాణికులకు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పర్యవేక్షణ చేపట్టారు అమ్మవారికి మొక్కులు చెల్లించుకోవడం కోసం భక్తులు అధిక సంఖ్యలు విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా దేవాలయ నిర్వహణ చేపట్టడం జరిగిందని దేవాలయ కార్య నిర్వహణ అధికారి కే కాంతరెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో జగిత్యాల దేవాదయ శాఖ డివిజన్ పరిశీలకులు ఎం రాజమౌళి దేవాదాయ కార్య కార్యనిర్వహణాధికారి కే కాంతారెడ్డి వివిధ ఆలయాల దేవాదాయ శాఖ డిప్యూటేషన్ సిబ్బంది కల్వకుంట్ల అనిల్ రావు కూకట్ల రాజేందర్ గుంటుక కేశవ్ మేత శారద తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ.

### టెంకాయ కొట్టి పనులను ప్రారంభించిన జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల జులై 01 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ 19వ వార్డులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించి ఇటీవల ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యుల తో కలిసి ప్రొసిడింగ్ పత్రాలను అందజేశారు అందుకు సంబంధించిన వార్డు కు చెందిన లబ్ధిదారులు మంగళవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేపట్టారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు విచ్చేసి టెంకాయ కొట్టి ఇందిరమ్మ ఇండ్ల పనులను ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను ఇటీవల అందజేయడం జరిగిందని ఇందులో భాగంగా మంగళవారం లబ్దిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం చేపట్టగా ఇట్టి కార్యక్రమంలో పాల్గొని టెంకాయ కొట్టి పనులను ప్రారంభించడం జరిగిందన్నారు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు తీసుకున్న ప్రతి ఒక్కరు కూడా ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టాలని నిర్మాణాలు చేపట్టాలని. కోరారు ఇంటి నిర్మాణం ఏ విధంగా జరిగితే ఆ విధంగా ఆ ఇంటి యజమాని బ్యాంకు ఖాతాలో డబ్బులు జమవుతాయన్నారు కావున అర్హులైన ప్రతి ఒక్కరు త్వరగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు చేపట్టాలని కోరారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అంటేనే పేద ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం పాటు పడే ప్రభుత్వం అన్నారు గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు అందజేయడమే కాకుండా అర్హులైన లబ్దిదారులు అందరికీ కూడా రేషన్ కార్డులు మంజూరు చేస్తూ రేషన్ దుకాణాల ద్వారా లబ్దిదారులందరికీ సన్న బియ్యాన్ని పంపిణీ చేపట్టిందన్నారు కావున అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను సతియోగం చేసుకోవాలి కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు తోపాటు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎంఏ నయీమ్. కోరుట్ల పట్టణ యూత్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎండి రిజ్వాన్ ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు

# సమస్యల పరిష్కారానికి కృషి జగిత్యాల ఎస్ఇ సుదర్శనం.



జగిత్యాల జూలై 01 (వుదయం ప్రతినిధి) సమస్యలు అడిగి తెలుసుకొని పరిష్కారానికి కృషి చేస్తానని జగిత్యాల జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఇ సుదర్శనం అన్నారు మంగళవారం జిల్లా విద్యుత్ ఎస్ఇ సుదర్శనం విద్యుత్ కార్మిక సంఘం టీఆర్వీకెఎస్ యూనియన్ నేతలు మంగళవారం కలిశారు వివిధ కార్మికుల సమస్యలపై ఎస్ఇ చర్చించి సానుకూలంగా స్పందించారు సమస్యలు త్వరలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వేణు జిల్లా కార్యదర్శి రాజావీరు జిల్లాలోని జగిత్యాల మెట్పల్లి డివిజన్ల అధ్యక్ష కార్యదర్శులు సతీష్ మధు దేవరాజు శ్రీధర్ సిటీ సర్కిల్ అధ్యక్షులు సతీష్ కార్యదర్శి చంద్రశేఖర్ విద్యుత్ కార్మికులు పాల్గొన్నారు

# కలెక్టర్ ఆధ్వర్యంలో డిటి సత్యనారాయణ పదవి విరమణ కార్యక్రమం



సత్తుపల్లి జూలై 1 (వుదయం ప్రతినిధి) సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ సత్యనారాయణ పదవి విరమణ కార్యక్రమంసోమవారం ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, జాయింట్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిటి సత్యనారాయణ ను శాలువా కప్పి మెమొంటోను అందజేసి ఘనంగా సన్మానించారు. సత్తుపల్లి డివిజన్ లోని నాలుగు మండలాలలో డిప్యూటీ తాసిల్దార్ గా విధులు నిర్వహించారు. పదవి విరమణ పొందిన డిటి సత్యనారాయణ తన విధి నిర్వహణలో రేషన్ బియ్యం లో కొన్ని సమస్యలు ఉన్నప్పటికీ, సీఎంఆర్ ధాన్యం సేకరణలో వారు చూపించిన చొరవతో రైతులు ఆనందం వ్యక్తం చేసేవారని , తను చేసిన సేవ అందరి మన్ననలు పొందారని . అందరితో స్నేహ భావంతో మెలిగేవారని , ఏదైనా సమస్యల పై తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించే వారని పలువురు వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ శ్రీజ రెవెన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సునీల్ రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ తోటి ఉద్యోగస్తులు స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు, ఎరువులు అమ్మేవారిపై కఠిన చర్యలు తప్పవు.

### విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అమ్మే డీల్లర్లతో సమావేశమైన వ్యవసాయ సహాయ సంచాలకులు బి. సరిత.



పాలేరు జూన్ 1 (వుదయం ప్రతినిధి): తిరుమలాయపాలెం మండలంలో కూసు మంచి డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీమతి బి సరిత , తిరుమలాయపాలెం మండల వ్యవసాయ అధికారి సీతారామిరెడ్డి ల ఆధ్వర్యంలో మండల విత్తనాలు, ఎరువులు , పురుగుమందులు అమ్మే డీలర్ల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో వారికి విత్తనాలు., ఎరువులు పురుగుమందుల వ్యాపారం చేయుటకు కావాల్సిన నియమ నిబంధనలను తెలియజేస్తూ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది .ఈ సమావేశంలో వ్యవసాయ సహాయ సంచాలకులు బి సరిత మాట్లాడుతూ ఎవరైనా డీలర్లు నకిలీ విత్తనాలు గాని పురుగు మందులు గాని అమ్మినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించినారు. రైతులకు మేలుజరిగే విదంగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమనకు మండలంలోని డీలర్లు సదస్సులో పాల్గొన్నారు.

## ప్రకృతి విపత్తులను సమర్థంగా ఎదుర్కోవాలి

**-జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్**




గద్వాల జూలై 01 (వుదయం ప్రతినిధి) జిల్లాలో ప్రకృతి విపత్తులు సంభవించినపుడు వాటిని సమర్థంగా ఎదుర్కొనేందుకు, అన్ని శాఖలు సమన్వయంతో ముందుస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడీఓసీ సమావేశం హాల్ నందు విపత్తు నిర్వహణ యాక్షన్ ప్లాన్ పై సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విపత్తులు సంభవించిన తరువాత స్పందించేది కాకుండా, ముందుగానే జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. గద్వాల్ జిల్లా రెండు నదులైన కృష్ణా, తుంగభద్ర నదులకు మధ్యలో ఉండటంతో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గత పది సంవత్సరాలలో ఎలాంటి విపత్తులు సంభవించినప్పటికీని, 2009 లో వరదలు వచ్చినప్పుడు పంట నష్టం జరిగింది తప్ప ఇతర సమస్యలు తలెత్తలేదని గుర్తు చేశారు. ఈసారి జిల్లాలో ముందస్తుగా జూన్ మాసం నుండి వర్షాలు కురుస్తున్నందున అధికంగా వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. విపత్తులు రాకముందే ముందస్తు చర్యలలో భాగంగా జిల్లా స్థాయి మాదిరిగా అన్ని మండలు, గ్రామ స్థాయిలో కమిటీలను తహసిల్దార్ అధ్యక్షతన ఏర్పాట్లు చేసుకొని సమావేశాలను నిర్వహించు కోవాలని కలెక్టర్ సూచించారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ)ను విపత్తుల జిల్లా నోడల్ అధికారిగా నియమించినట్టు తెలిపారు. తహసీల్దార్లు మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించి, సమర్థవంతమైన బృందాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా నీటిపారుదల, విద్య, వైద్య, రోడ్లు భవనాలు, పశుసంవర్ధకం, మత్స్యశాఖల అధికారులు తమ పరిధిలో చేపట్టాల్సిన పనులపై అవగాహన కల్పించారు. వచ్చే మూడు నెలలు అప్రమత్తంగా ఉండి ఏమైనా సమస్యలు తలెత్తితే వెంటనే స్పందించే విధంగా సిద్ధంగా ఉండాలన్నారు. నది పరివాహక ప్రాంతాలలో ఉన్న గ్రామాలకు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. శిథిలావస్థలో ఉన్న గృహాలను, పాతశాలలను ముందస్తుగానే గుర్తించాలని సూచించారు. అవసరమైతే వారిని ఇతర ప్రాంతాలకు తరలించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. చెరువులు, కుంటల వద్ద ఏమైనా సమస్యలు తలెత్తితే వెంటనే స్పందించాలని ఇరిగేషన్ శాఖ అధికారులకు సూచించారు. పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారులు వారి పరిధిలోని రోడ్లను ఎప్పటికప్పుడు గమనిస్తూ అవసరమైన మరమత్తు పనులను చేపట్టాలని సూచించారు. నది పరివాహక ప్రాంతాలలో గర్భిణీ స్త్రీల కోసం అత్యవసర సేవల కోసం వాహనాలను ఏర్పాటు చేసి తరలించే విధంగా చూడాలని, అదేవిధంగా గ్రామాలలో ఫీవర్ సర్వే నిర్వహిస్తూ అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలన్నారు. డెంగ్యూ వ్యాధి ప్రబలకుండా ఆశాలు, ఏఎన్ఎంలు చురుకుగా సేవలందించాలని సూచించారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో గ్రామాలలో పారిశుద్ధ్య పనులు ఎప్పటికప్పుడు చేపడుతూ రోడ్లపై మురికి నీరు నిలవకుండా చర్యలు చేపట్టాలన్నారు. విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా చూడటం, నీటిలో మునిగిన విద్యుత్ స్తంభాలు, వేలాడే తీగల వల్ల ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖను ఆదేశించారు. వరదల వల్ల ఎలాంటి నష్టం సంభవించకుండా మత్స్యకారులతో సమావేశాలు నిర్వహించి పడవలను, గజ ఈతగాళ్లను సిద్ధం చేసుకోవాలని సూచించారు. ప్రకృతి వైపరీత్యాల చట్టం ప్రకారం అన్ని శాఖల అధికారులు బాధ్యతతో పని చేయాలని, ప్రతి శాఖ అధికారులు వచ్చే రెండు నెలలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అన్నారు. గత అనుభవాలను పరిగణనలోకి తీసుకుని ముందస్తు చర్యలతో విపత్తుల ప్రభావాన్ని తగ్గించేందుకు అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలన్నారు. జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు మాట్లాడుతూ, విపత్తు నిర్వహణ చట్టం-2005 ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని పేర్కొన్నారు. జిల్లాలో భూగోళికంగా ఎక్కడ ఎలాంటి పరిశ్రమలు లేవని, మారుతున్న వాతావరణానికి అనుకూలంగా వర్షాల వల్ల విపత్తులు సంభవించే అవకాశం ఉందన్నారు. భారీ వర్షాల వల్ల శిథిలావస్థలో ఉన్న గృహాలు కూలిపోయి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, ఇలాంటి సమయంలో తక్షణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంటుందని, ఇందుకు గాను జిల్లా మండల స్థాయిలో కంట్రోల్ రూములు ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్, ఫైర్, ఎలక్ట్రిసిటీ అధికారులు 24/7 అప్రమత్తంగా ఉండాలన్నారు. భారీ వర్షాల వల్ల నేటి ప్రవాహం పెరిగినప్పుడు ప్రమాదాల నివారణకు మత్స్యకారులు (గజ ఈతగాళ్ళు) అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఉత్తమ నైపుణ్యాలు కలిగిన యువ పోలీసు అధికారుల బృందాన్ని నియమించి పోలీసు శాఖ అన్ని విభాగాలతో సమన్వయంగా పనిచేస్తుందని ఎస్పీ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగ రావు, ఆర్డీఓ అలివేలు, సంబంధిత శాఖల అధికారులు, తహసిల్దార్లు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే దొంతి సమక్షంలో పాకాల సరస్సు నీటి విడుదల.

**-నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు.**



ఖానాపురం జులై 1 వుదయం ప్రతినిధి):ప్రపంచంలో పేరు ప్రతిష్టలు గాంచిన పాకాల సరస్సు నీటిని లాంఛనంగా నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో నేడు సోమవారం ఉదయం నారుమల్లకు నీటిని విడుదల చేస్తున్నట్లు నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు మండల రైతులకు ఆయకట్టు రైతులకు ప్రజలకు నాయకులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు ఉదయం 8:30 కు పాకాల సరస్సు నీటిని విడుదల చేస్తున్నట్లు తెలుపుతూ ఇట్టి కార్యక్రమానికి ఆయకట్టు రైతులు ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## కల్వచర్ల గ్రామ అభివృద్ధికి శ్రద్ధగా అడుగులు ః

## మహిళల ఉపాధి కోసం ఉచిత శిక్షణ ప్రారంభం



పెద్దపల్లి జిల్లా: జూన్ 1 (వుదయం) ప్రతినిధి): కల్వచర్ల గ్రామంలో మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం రేండ్ల శారద, కుమారస్వామి దంపతులు సేవా దృక్పథంతో ముందుకు వచ్చారు. గ్రామస్థాయి ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకు వీరు స్వయంగా కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించి, అనేక మహిళలకు ఉచితంగా శిక్షణ అందిస్తున్నారు. శిక్షణ పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్లు కూడా అందజేశారు. మహిళలు ఆర్థికంగా స్వావలంబులు కావడమే లక్ష్యంగా వీరి ప్రయత్నం గ్రామస్థాయిలో మంచి ఆదరణను సంపాదిస్తోంది. కేవలం ఉపాధి కాకుండా, గ్రామ అభివృద్ధికి అవసరమైన ప్రతి రంగంలో సేవ చేయాలనే సంకల్పంతో వీరు ప్రజల మద్దతు కోరుతున్నారు. కల్వచర్లను అభివృద్ధి దిశగా నడిపించాలనే సంకల్పంతో ఈ దంపతులు ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారు.

## సీజనల్ వ్యాధులు, వరదల పట్ల అవగాహనా సదస్సు.

**-తిరుమలాయపాలెం మండల, అధికారులు,గ్రామాల కార్యదర్శులు, సిబ్బంది,తప్పనిసరి హాజరుకావలి జిల్లా కలెక్టర్.**

పాలేరు జులై 1 వుదయం ప్రతినిధి. తిరుమలాయపాలెం మండలం నేడు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తిరుమలాయపాలెం మండలంలోని అధికారులు మరియు సిబ్బందితో బుధవారం మధ్యాహ్నం గం.01:30లకు దమ్మాయిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని రైతువేదిక నందు గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకి వర్షాకాలం వచ్చింది కాబట్టి వరదల-నివారణ చర్యలు, సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు తీసుకొనవలసిన జాగ్రత్తలు, పరిసరాల పారిశుధ్య నిర్వహణ తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించబడును. అందరూ మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఆపదమిత్ర సభ్యులు, గ్రామపంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్స్ఈ సమావేశంనకు హాజరు కావాలని తిరుమలాయపాలెం మండల అభివృద్ధి అధికారి కోరారు.

## మంత్రి అడ్లూరిని కలసిన ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణ

**-వికలాంగుల సమస్యలపై వినతి పత్రం అందజేత**

**-సానుకూలంగా స్పందించిన మంత్రి అడ్లూరి**



ధర్మపురి,జూలై 01(వుదయం విలేఖరి):ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ మంగళవారం రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను హైదరాబాద్ లోని సచివాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి దివ్యాంగుల సమస్యల పైన దివ్యాంగుల తో కలసి మంత్రి కి వినతిపత్రాన్ని అందజేశారు.వారి సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిన మంత్రి వికలాంగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## చినుకు పడితే చిత్తడే.

**-అయిజలో అభివృద్ధి నువ్వు ఎక్కడ**



అలంపూర్ జూలై 01 (వుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణంలో చిన్నపాటి వర్షం కురిసిన చాలు కొత్త బస్టాండ్ నుండి తెలంగాణ చౌరస్తా వరకు ప్రధాన రహదారిపై షాపుల ముందు వర్షపు నీరు చెరువులలా తలపిస్తున్నాయి. వాహనదారులు, షాపుల వారికి, ఇటు కాలని వాసులు ఇంటికి వెళ్లాలంటేనే ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. పన్నుల విషయంలో ముక్కు పిండి వసూలు చేసే మున్సిపల్ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు. అభివృద్ధి మాత్రం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్టు ఉంది. ప్రజల సమస్యపై ఏ ఒక్క రాజకీయ నాయకుడు కూడ స్పందించకపోవడం శోచనీయం అని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రజల సమస్యలను మున్సిపల్ అధికారులు స్పందించి వర్షపు నీరు నిలువకుండా శాశ్వత పరిష్కారం చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## జిల్లా స్కౌట్ ఆర్గనైజింగ్ కమిషనర్ నియామకం



జన్నారం, జూలై 1(వుదయం విలేకరి) జన్నారం మండలంలోని కామనపల్లి గ్రామానికి చెందిన కత్తెరపాక రాజేష్ మంచిర్యాల జిల్లా స్కౌట్ డిస్ట్రిక్ట్ ఆర్గనైజింగ్ కమిషనర్ గా నియమింపబడ్డారు.నేషనల్ కమిషనర్ ఆఫ్ ఇండియా న్యూఢిల్లీ ఉత్తర్వులు మేరకు రాజేష్ ను జిల్లా ఆర్గనైజింగ్ కమిషనర్ గా నియమించినట్లు తెలంగాణ స్టేట్ స్కౌట్ ఆర్గనైజింగ్ కమిషనర్ అశోక్ కుమార్ మంగళవారం రోజున తెలిపారు.ఈ సందర్భంగా రాజేష్ కు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## కేజీబివిలో దరఖాస్తులు స్వీకరణ స్వీకరణ

బెల్లంపల్లి, జులై1 (వుదయం ప్రతినిధి) కస్తూర్బా గాంధీ విద్యాలయం తాండూర్ నందు ఖాళీ గా వున్న (1) అసిస్టెంట్ కుక్ ,డే వాచ్ ఉమెన్ (1) స్కావెంజర్/స్వీపర్(1) పోస్టులకు గాను (కాంట్రాక్టు పద్ధతి లోపనిచేసేందుకు) అర్హత గల స్థానిక మండలానికి చెందిన మహిళా అభ్యర్థులు 02/07/2025 నుండి 07/07/2025 సాయంత్రము వరకు స్థానిక మండల విద్యా వనరుల కేంద్రం (%వీ=జ%) తాండూర్ నందు దరఖాస్తు చేసుకోవాలని ఎంఈ ఓ మల్లేశం ఒక ప్రకటన లో తెలిపారు. 1.అసిస్టెంట్ కుక్( 1 ) పోస్ట్ కొరకై 7 వ తరగతి ఉత్తీర్ణత కల్గి 18 నుండి 45 వయసు కల్గి వుండాలి 2. డే వాచ్ ఉమెన్ (1)పోస్ట్ కొరకై 10 వ తరగతి ఉత్తీర్ణత కల్గి 18 నుండి 45 సం// వయసు గల అభ్యర్థులు 3. స్కావెంజర్/స్వీపేర్ (1)పోస్ట్ కొరకై 7వ తరగతి ఉత్తీర్ణత కల్గి 18 నుండి 45 సం//ల వయసు గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.

## నీటి సంపులో పడి బాలుడు మృతి.



కోదాడ రూరల్ జూలై 01 (వుదయం ప్రతినిధి): నీటి సంపులో పడి బాలుడు మృతి చెందిన సంఘటన కోదాడ మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం హుజూర్ నగర్ మండలం లకారం గ్రామానికి చెందిన నాగేశ్వరికి గుడిబండ గ్రామానికి కి చెందిన గోపి తో గత మూడు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వారికి ఒక కుమారుడు పుట్టాడు. తల్లి నాగేశ్వరి నిద్రనుండి లేచి చూసే లోపే కుమారుడు మహదేవ్ (లక్కి) ఆడుకుంటూ ఇంటి వెనక ఉన్న సంపు లో ప్రమాదవశాస్తు జారిపడగా గమనించిన తల్లి స్థానికుల సహాయం తో కుమారుడిని కోదాడ ప్రభుత్వ వైద్య శాలకు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు.దీంతో గుడిబండ గ్రామం లో విషాద ఛాయలు అలుముకున్నాయి. బాలుడు తండ్రి గోపి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి తెలిపారు.

## జులై 9 న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**-సమ్మె నోటీసు అందజేసిన ఆశా వర్కర్స్.**



పాలేరు జులై 1 వుదయం ప్రతినిధి తిరుమలాయపాలెం మండలం. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జులై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జరుగుతుందని దానిని కార్మిక సంఘాలు , స్కీమ్ వర్కర్లందరూ జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా నాయకులు వసపొంగు .వీరన్న పిలుపునిచ్చారు మంగళవారం సుబ్లేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య అధికారి డాక్టర్ వసుంధర కి సిఐటియు ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు అందరూ సమ్మె నోటీసుని అందజేయడం జరిగింది ఈ సందర్భంగా వసపంగు వీరన్న మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఆశా లందరూ డాక్టర్లతో సమానంగా తమ ప్రాణాలను కూడా లెక్కచేయకుండా కరోనా కష్టకాలంలో ఎంతో సేవ చేశారని అటువంటి కష్టతరమైన పరిస్థితుల్లో కూడా పనిచేసిన ఆశా వర్కర్ల పట్ల కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపుతోందని వారిని వెంటనే ప్రభుత్వ ఉద్యోగస్తులుగా గుర్తించాలని కనీస వేతనం 26 వేల రూపాయలవేతన చట్టం అమలు చేయాలని నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు కావున కార్మికులందరూ 9వ తారీఖున తిరుమలాయపాలెం మండలంలో భారీ ర్యాలీ జరుగుతుందని వారు తెలిపారు ఆశా వర్కర్లందరూ మరియు స్కీం వర్కర్ లందరూ భాగస్వామ్యం కావాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు, మోటమర్రి నాగేంద్ర , కూరపాటి లత , నాగలక్ష్మి, , సత్యవతి, సరిత , లక్ష్మి , సైదమ్మ, పుష్ప సుబ్లేడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పనిచేస్తున్న ఆశా వర్కర్లందరూ పాల్గొన్నారు.

## లక్క మారి కాపు సంఘం నూతన కమిటీ ఎన్నిక.

**-అధ్యక్షుడిగా మేడిద కుమార్.**



ఖానాపురం జూలై 1 వుదయం ప్రతినిధి. లక్కమరికాపు సంఘం నూతన అధ్యక్షుడిగా మేడిద కుమారుని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం కమిటీని ఎన్నుకున్నారు. లక్క మారి కాపు సంఘం నూతన అధ్యక్షుడిగా మేడిద కుమార్, గౌరవ అధ్యక్షుడు ఏసిరెడ్డి.రవి, ఉపాధ్యక్షుడు ఊరటి.కుమారస్వామి, కార్యదర్శి ఊరటి అనిల్, సహాయ కార్యదర్శి కడుదురి వినయ్, కోశాధికారి ఏసిరెడ్డి సంపత్, కార్యవర్గ సభ్యులు సింగిరెడ్డి రమేష్, కడుదురి స్వామి, పెంతల కొమురయ్య,కడుదురి చంద్రమౌళి,పెండ్లి ఆనంద్, పెండ్లి అనిల్, పెంతల శ్యామ్, పెండ్లి రాములు తదితరులు పాల్గొన్నారు.

## గౌరీగూడెంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి చేసిన మట్టా



సత్తుపల్లి జూలై 1 (వుదయం ప్రతినిధి) ఖమ్మం జిల్లా, సత్తుపల్లి మండలం, గౌరిగూడెం గ్రామం లో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి గౌరిగూడెం గ్రామం లో సీఎం రిలీఫ్ పండ్ ను చెక్కును ఏడుకొండలు కుటుంబానికి అందజేశారు అనంతరం గ్రామం లోని పల్లె ప్రకృతి వనం కు సీసీ రోడ్ మంజూరు చేస్తాను అని తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, చల్లగుళ్ళ నరసింహారావు ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్, గాదె చెన్నారావు, చల్లగుల్ల నర్సింహారావు, కమల్ పాషా, గోళ్లమూడి మధుబాబు, అక్కిరెడ్డి, మట్టా చెన్నారావు, అగోతు రామారావు, సూర్య, జీకే, నల్లంటి, రాంబాబు, , హర్ష సాయి, కిరణ్, అన్నమయ్య, తాణింకి శ్రీను, మహేష్, కృష్ణవేణి, అపర్ణ, సాంబు, మరియు కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఈనెల 10వ తేదీన సాయి రామా దేవాలయంలో గురు వ్యాస పౌర్ణమి వేడుకలు




కోరుట్ల జూలై 01 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో గల శ్రీ సాయిరామ దేవాలయంలో తేదీ 10 7 2025 గురువారం గురు వ్యాస పౌర్ణమి సందర్భంగా తేదీ 3 7 2025 గురువారం నుండి 17 2025 గురువారం వరకు దేవాలయంలో శ్రీ సాయి సచ్చరిత్ర పారాయణ మహా యజ్ఞం కార్యక్రమం మహా వైభవంగా నిర్వహించబడును ఇట్టి కార్యక్రమంలో పారాయణం చేయు వారికి భక్తులకు ఆలయం పక్షాన స్వాగత సుస్వాగతం తెలియజేస్తున్నారు కావున ఇట్టి కార్యక్రమమునకు దేవాలయంలో నిర్వహించే అన్నదాన కార్యక్రమంనకు ధనవస్తు రూపేనా దాతలుగా వ్యవహరించి బాబా కృపకు పాత్రులు కాగలరని కోరుచున్నామన్నారు దాతలుగా వ్యవహరించు వారు పారాయణం చేయదలచిన వారు దేవాలయ కార్యాలయం నందు సంప్రదించగలరని కార్య నిర్వహణ అధికారి కే కాంతరెడ్డి తెలిపారు

## టీబీ రహిత సమాజం కోసం కృషి చేద్దాం: డాక్టర్ పృథ్వి



మధిర జూలై 1(వుదయం ప్రతినిధి) మధిర పట్టణంలోని ఎస్సీ కాలనీ హరిజనవాడ హైస్కూల్ ప్రాంగణం లో కేంద్రం రాష్ట్ర ప్రభుత్వలు ద్వారా ప్రధాన మంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా మంగళవారం ఉదయం పీహెచ్ సీ దెందుకు రు వైద్య లు డాక్టర్ పృథ్వి రాజ్ నాయక్ ఆధ్వర్యంలో లో 100 డేన్ టీబీ వ్యాది నివారణ అవగహన కార్యక్రమం లో భాగంగా హెల్త్ క్యాంపు ఏర్పాటు చేసి టీబీ లక్షణాలు వున్న అనుమానిత ప్రజలు నుండి తేమడా సేకరించి టీ హాబ్ కు పంపినారు. బిపి షుగర్ వున్న వారికి టీబీ గురించి ముందు గా సంపూర్ణముగా అవగాహన పరచి చిరువ్యాదులుకూ చికిత్స నిర్వహించ తగిన మందులు ఇచ్చారు.ఈ కార్యక్రమం పీహెచ్సి ఆరోగ్య సిబ్బంది క్యాంపు ఇంచార్జ్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వి వెంకటేశ్వర్లు హైస్కూల్ హెచ్ఎం విజయ్ శ్రీ పాల్గొన్నారు. ఆ ప్రాంతం పెద్దలు గద్దలప్రకాష్ (నాని )మాధురి అంగన్వాడీ మెప్మా సిబ్బంది పాల్గొన్నారు

# త్రిశక్తి మాత ఆలయంలో ఆషాడ మాసం అమ్మవారికి బోనాల జాతర.



కోరుట్ల జూన్ 30 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో గల త్రిశక్తి మాత ఆలయంలో గణేశ నవదుర్గ మండలి ఆధ్వర్యంలో ఆషాడ మాసం సందర్భంగా అమ్మవారికి బోనాల సమర్పన కార్యక్రమం చేపట్టారు ఇందులో భాగంగా ముందుగా అమ్మవారికి ఉదయం పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు ఈసందర్భంగా గణేష్ నవదుర్గ మండల సభ్యులు త్రిశక్తి మాత భక్తులు మహిళలు పెద్ద ఎత్తున బోనాలను డప్పు చప్పులతో అంగరంగ వైభవంగా ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి బోనాల నైవేద్యం సమర్పించుకున్నారు అమ్మవారి సన్నిధిలో ప్రతిరోజు భక్తులు వచ్చి తమ కోరిన కోర్కెలు తీర్చాలని వేడుకుంటారు భక్తుల కోరిన కోరికలు తీర్చిన అమ్మవారికి భక్తులు భక్తి శ్రద్ధలతో బోనాన్ని నైవేద్యంగా సమర్పించుకున్నారు కోరుట్ల పట్టణంలో పంటలు సమృద్ధిగా పండాలని ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని అందరి పట్ల అమ్మవారి దయ ఉండాలని భక్తులు కోరుకున్నారు ఈకార్యక్రమంలో గణేశ నవదుర్గ మండలి గౌరవాధ్యక్షులు కట్ట నారాయణ అధ్యక్షులు కటుకం గణేష్ ప్రధాన కార్యదర్శి గజ్జెల శంకర్ కోశాధికారి అడువాల ప్రభాకర్ కార్యవర్గ సభ్యులు గాజుల రమేష్ లక్కంపల్లి విజయ్ నవీన్ కార్యకర్తలు కటుకం గంగారాం చింతకింది సత్యనారాయణ కార్తీక్ ప్రవీణ్ రాము కళ్యాణ్ వెంకటేష్ భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# ఏపీజే అబ్దుల్ కలాం రోడ్డు సూచిక బోర్డును వెంటనే ఏర్పాటు చేయాలి.

**-మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేసిన స్థానిక నేతలు.**



కోరుట్ల జూలై 01 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ 2వ వార్డు హాజిపురా వద్ద గత నాలుగు నెలల క్రితం జరిగిన స్కూలు బస్ ప్రమాదంలో ఏపీజే అబ్దుల్ కలాం రోడ్డు ను సూచించే బోర్డు దెబ్బతింది ఇట్టి బోర్డును ఇంకా పునరుద్ధరణ చేయబడలేదు ఈ బోర్డు ఈ ప్రాంతంలో రహదారి సూచనలు గుర్తింపు కోసం చాలా ముఖ్యమైనది దీని పునరుద్ధరణ ఆలస్యం వల్ల స్థానికులకు వాహనదారులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి కావున ఈ బోర్డును వీలైనంత త్వరగా పునరుద్ధరించేలా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రాన్ని అందజేసిన కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అబ్దుల్ వాసిద్ కోరుట్ల పట్టణ 2వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ అబ్దుల్ ముస్బీత్ ముజ్జు

# ప్రముఖ సైకాలజిస్ట్ బివి పట్టాభిరామ్ కన్నుమూత



హైదరాబాద్ జూలై 1 : ప్రముఖ సైకాలజిస్ట్, వ్యక్తిత్వ వికాస నిపుణులు బివి పట్టాభిరామ్ (75) కన్నుమూశారు. సోమవారం ఆయన గుండెపోటుతో తుదిశ్వాస విడిచారు. తూర్పు గోదావరి జిల్లాకు చెందిన 'రావ్ సాహెబ్' భావరాజు సత్య నారాయణ సంతానంలోని 15 మంది ఒకరు పట్టాభిరామ్. కౌమార దశలో కాలి వైకల్యంతో న్యూనత భావాన్ని జయించి తానని తాను ఇంద్రజాలికుడిగా, రచయితగా తీర్చిదిద్దుకున్నారు. కాకినాడలో చదువుతున్న రోజుల్లో ఎంబేర్ రావు అనే ఇంద్రజాలికుడి దగ్గర ఆ విద్యను నేర్చుకున్నారు.1970 నాటికి ఆయన పూర్తిస్థాయి ఇంద్రజాలకుడిగా ఎదిగారు. 1984లో హైదరాబాద్‌లో కళ్లకు గంతలు కట్టుకొని రవీంద్ర భారతి నుంచి చార్మినార్ వరకూ స్కూటర్ నడిపి. ఇంద్రజాల విద్యలో తెలుగునేలపై కొత్త అధ్యాయాన్ని లిఖించారు. ఆ తర్వాత తన వద్ద ఉన్న విద్యతో ప్రజలకు ఎంతో మేలు చేశారు. దూరదర్శన్‌లో కొన్ని సీరియల్స్‌తో పాటు పలు సినిమాల్లో ఆయన నటించారు. ఇక పట్టాభిరామ్‌కు భార్య జయ, కుమారుడు ప్రశాంత్ ఉన్నారు. పట్టాభిరామ్ భార్య కూడా వ్యక్తిత్వ వికాస నిపుణురాలిగా పేరు పొందారు. ఖైరతాబాద్‌లోని స్వగృహంలో ఆయన పార్థివదేహాన్ని ఉంచారు. బుధవారం ఉదయం 9 గంటల నుంచి అభిమానుల సందర్శనార్థం అక్కడ ఉంచనున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు మహా ప్రస్థానంలో పట్టాభిరామ్ అంత్యక్రియలు జరగనున్నాయి.

# జిల్లా పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు.

**-జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్**



జగిత్యాల జూలై 01 (వుదయం ప్రతినిధి) జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల (జూలై 1వ తేది నుండి 31 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ తెలిపారు దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు రాస్తా రోకోలు నిరసనలు ర్యాలీలు పబ్లిక్ మీటింగ్ లు సభలు సమావేశాలు నిర్వహించరాదన్నారు శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పి సూచించారు కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణ కు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు

# గ్యారేజ్ సిబ్బందికి శిక్షణ తరగతులు.

**డిపో మేనేజర్ మనోహర్**



కోరుట్ల జూలై 01 (వుదయం ప్రతినిధి) ప్రస్తుత పోటీ ప్రపంచంలో రాణించుటకు వృత్తి నైపుణ్య శిక్షణలో భాగంగా ప్రస్తుతం ఉన్న పరిణామాలను వృత్తిపరమైన సవాళ్లను ఎదుర్కొనుటకు టీజీఎస్ ఆర్టీసీ ఎండి సజ్జనార్ ఆదేశానుసారం మంగళవారం కోరుట్ల గ్యారేజ్ సిబ్బందికి పవర్ శిక్షణ కార్యక్రమం డిపో మేనేజర్ మనోహర్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఇట్టి శిక్షణ కార్యక్రమానికి గ్యారేజ్ సిబ్బంది గ్యారేజ్ సూపర్ వైజర్ లు హాజరయ్యారు అలాగే డిపో మేనేజర్ మనోహర్ అసిస్టెంట్ మెకానికల్ ఫోర్ మెన్ షాదిక్ అలీ అన్ని రకాల అంశాల పైన శిక్షణను ఇచ్చారు

### ఆసిఫాబాద్‌లో వనమహోత్సవం పాల్గొన్న కలెక్టర్, ఎమ్మెల్యే

సిర్పూర్,జూలై 01(వుదయం ప్రతినిధి): ఆసిఫాబాద్‌లోని క్రీడా పాఠశాల మైదానం, ఆర్టీఓ కార్యాలయంలో మంగళవారం వనమహోత్సవం ఉత్సాహంగా జరిగింది. కలెక్టర్ వెంకటేశ్ దోత్రే, ఎమ్మెల్యే కోవలక్ష్మి ముఖ్య అతిథులుగా పాల్గొని మొక్కలు నాటారు. జీవకోటి మనుగడకు మొక్కలే ఆధారం అని వారు పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు.

# ఘనంగా ధర్మపురి లయన్స్ క్లబ్ దశాబ్ది ఉత్సవాలు

**-లయన్స్ అధ్వర్యంలో పలువురికి సన్మానం**

ధర్మపురి,జులై 01(వుదయం విలేకరి): పట్టణంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం 320 జి ఏర్పడి10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా డిస్టిక్ గవర్నర్ ఆదేశాల మేరకు హనుమాన్ విగ్రహం వద్ద ధర్మపురి లయన్స్ క్లబ్ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా పతాక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పోస్టల్ వర్కర్స్ డే ను పురస్కరించుకొని ధర్మపురి పోస్ట్ ఆఫీస్ నందు పోస్ట్ మాస్టర్, సిబ్బందిని సన్మానించారు.డాక్టర్స్ డే సందర్భంగా ధర్మపురి ప్రభుత్వ ఆసుపత్రి నందు 15 మంది వైద్యులను శాలువాలతో ఘనంగా సన్మానించి మెమొంటోస్ అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డా. రవి మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో అనేక రకమైన సేవలు లభిస్తున్నాయని ప్రతి ఒక్కరూ వాటిని సద్వినియోగ పరుచుకోవాలని ఆయన సూచించారు.తమ సేవలను గుర్తించి తమను సన్మానించినందుకు ధర్మపురి లయన్స్ క్లబ్ వారికి ధన్యవాదాలు తెలిపారు.చార్టర్ అకౌంట్స్ డే సందర్భంగా సీఏ కే. ఆకాంక్ష ను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ప్రొఫెషనల్ డే సందర్భంగా తమ సేవలను గుర్తించి సన్మానించినందుకు ఆమె లయన్స్ లకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మామిడాల రవీందర్, సెక్రటరీ సర్జారావు కోశాధికారి పప్పుల శ్రీనివాస్, జోనల్ చైర్ పర్సన్ పిన్న శ్రీనివాస్,డిసి జక్కు రవీందర్, ఇందారపు రామకృష్ణ, భీమనాతి అశోక్, సాయిని సత్యనారాయణ లయన్స్ సభ్యులు పాల్గొన్నారు.

# నేడు ఎమ్మెల్యే దొంతి సమక్షంలో పాకాల సరస్సు నీటి విడుదల.



నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు.

ఖానాపురం జులై 1 (వుదయం ప్రతినిది): ప్రపంచంలో పేరు ప్రతిష్టలు గాంచిన పాకాల సరస్సు నీటిని లాంఛనంగా నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో నేడు సోమవారం ఉదయం విడుదల చేస్తున్నట్లు నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు మండల రైతులకు ఆయకట్టు రైతులకు తెలిపారు.

# ఈ సీజనల్ పండుతో ఎన్నో లాభాలు..

అటువంటి వాటిల్లో నేరేడు పండ్లు ముఖ్యమైనవి. వీటిల్లో విటమిన్లు సమృద్ధిగా ఉంటాయి. ఆయుర్వేద నిపుణుల అభిప్రాయం ప్రకారం..నేరేడు పండు తినడం ఆరోగ్యానికి చాలా మంచిది. ఇది శరీరాన్ని చల్లగా ఉంచడంలో సహాయపడుతుంది. నేరేడు పండులో విటమిన్ సి, బి12, ఐరన్, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఖనిజాలు, ఫైబర్‌కు ఇవి మూలం. ఈ పండును క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గుతాయి. నేరేడు పండ్లలో తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటుంది. నేరేడు పండ్లు జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. ఈ పండ్లలో ఆంథోసైనిన్లు ఉంటాయి. ఇవి శరీరంలోని కణాలకు చాలా మంచివని నిపుణులు చెబుతారు. ఈ పండ్లలో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. ఇది రక్తహీనతను తగ్గిస్తుంది. నేరేడు పండ్లలో కేలరీలు చాలా తక్కువగా ఉండటం వల్ల, బరువు తగ్గాలనుకునే వారికి కూడా ఇవి సహాయపడతాయి. ఇందులో అధిక మొత్తంలో ఫైబర్ ఉంటుంది. ఫలితంగా, దీనిని తిన్న తర్వాత కడుపు నిండినట్లు అనిపిస్తుంది. ఇది అతిగా తినే అలవాటును నియంత్రించడంలో సహాయపడుతుంది. కాబట్టి బరువు తగ్గడంలో హెల్ప్ చేస్తుంది. ఇందులో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి ఉంటాయి. ఇవి చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. ఆరోగ్యకరమైన వ్యక్తి రోజులో దాదాపు 200 గ్రాముల వరకు నేరేడు పండ్లు తినవచ్చని నిపుణులు చెబుతున్నారు.




